# 12
# ఆలోచనలు, తుది నిర్ణయాలు

> ''శరీరమొక్కటే, **ఆత్మ**యు ఒక్కడే; ఆ ప్రకారమే మీ పిలుపువిషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాస మొక్కటే, బాప్తిస్మమొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికిపైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు'' (ఎఫెసీ. 4:4-6).

బాప్తిస్మం యొక్క భావం, ఉద్దేశం అనేవాటి గ్రహింపులో ఆయా గుంపులు, వ్యక్తులు భిన్నంగా ఉంటారు. రక్షించడానికి శక్తిగల ప్రభువైన యేసు రక్తమందలి విశ్వాసంతో అర్థసహితంగాను, ఉద్దేశపూర్వకంగాను కార్యం జరిగించే దానికి బదులు, బాప్తిస్మాన్ని వీరిలో కొందరు వ్యర్థమైన మత కార్యంగా చేస్తారు.

బాప్తిస్మాన్ని గ్రహించాలంటే దేవుని ఆజ్ఞలకు, ఆయన వాగ్దానాలకు, విధేయతకు న్యాయ సూత్రంగా ఉపకరించు ఐదు సూత్రాలను (''పాత నిబంధనలోని మత సంబంధమైన కర్మ, గ్రహింపును చూడు'') మరియు ఉద్దేశం, కార్యం అనే చర్చను ఒకడు పునరాలోచన చేయాలి. (''క్రొత్త నిబంధనలోని మత సంబంధమైన కర్మ, గ్రహింపును'' చూడు.) కొన్ని కార్యాలకు మేళ్లను పొందే (లేక) సాధించే శక్తి ఉంటుంది, మరి కొన్నింటికైతే దేనిని సాధించడానికైనా ఏ శక్తి ఉండదు. తానేది చేస్తున్నాడో అది వాగ్దానం చేయబడిన దీవెనను తీసికొనిరాలేదు అని ఒకడు ఎరిగినట్టయితే, ఆ దీవెనను అనుగ్రహించడానికి మరియొకనిపైన వానికి విశ్వాసం ఉండాలి. గనుక వాగ్దానం చేసినవాడు తాను వాగ్దానం చేసింది చేస్తాడనే విశ్వాసం కలిగి దానిని పొందడానికి ఉద్దేశ పూర్వకంగా కార్యం జరిగించాలి.

మరియొకని కార్యమందు విశ్వాసముంచిన కారణాన పొందిన మేళ్లకును, తన సొంత కార్యాలవలన సాధించిన ఫలితాలకును మధ్య వ్యత్యాసముంది. దీనికి ఒక మంచి ఉదాహరణ యెరికో గోడలు కూలిపోవడం (యెహోషువ 6). ఆ గోడలు యెహోషువ యొక్కయు, ఇశ్రాయేలీయుల యొక్కయు చర్యలను బట్టి కూలిపో లేదు. ఆయన వాటిని కూల్చుతాడని ఉన్నవారి విశ్వాసాన్నిబట్టి దేవుడు ఆ గోడలను కూల్చాడు. వారు చేయ నాజ్ఞాపించినది గోడలను పడగొట్ట నేరవని వారికి తెలుసు. తమ సొంత కార్యమందలి, శక్తియందు ఉన్న విశ్వాసమును బట్టి గాక వాగ్దానం చేసిన దేవునియందలి విశ్వాసంతో ఇశ్రాయేలీయులు పని చేశారు. గోడలను కూల్చుతాడని దేవునియందలి విశ్వాసం లేకుండా వాటిని కూల్చుతాడని దేవునియందలి విశ్వాసముంచక వారు గోడల చుట్టు తిరిగియున్నట్టయితే, ఆ గోడలను పడేలా ఆయన చేసేవాడు కాదు – సరిగా కార్యం జరిగించకపోయింది గాక విశ్వాస లేమివలన అలా జరిగేదే. దేవుడు ఏమి చేస్తారో గ్రహించకయే వారు క్రియ చేసియున్నట్టయితే వారి కార్యం గుడ్డి విధేయత మీద ఆధారపడి జరిగేదేగాని దేవునియందలి విశ్వాసంవలన జరిగింది కాదు.

## బాప్తిస్మం, క్రియ చేయు దేవ నియందలి విశ్వాసం

బాప్తిస్మమనేది ఒకని విశ్వాసానికి, గ్రహింపుకు సరియైన సంబంధం లేకుండా నీటితోను సబ్బుతోను భౌతికమైన మురికిని పోగొట్టుకోడానికి చేసే స్నానం వంటిది కాదు. పాపం తీసివేసే అంతర్గతమైన శక్తి బాప్తిస్మంలో లేదు; యేసు యొక్క రక్తమే ఆ కార్యాన్ని జరిగించగలదు. మానవ క్రియా శక్తిని బట్టి దేవుని బహుమానం రాదు. కాని దేవుడు విశ్వాసాన్ని బహుకరించడం ద్వారా మానవుడు క్రియ చేస్తాడు. వారు చేయునది గోడలను కూల్చలేదని యెహోషువ మరియు ఇశ్రాయేలీయులు గుర్తించి యుండియు విశ్వాసంతో ఎలా పని చేశారో అలాగే బాప్తిస్మం పొందేవారు వారు చేయుదానిలో పాపం తీసివేయగల శక్తి లేదని వారు ఎరిగియుండియు విశ్వాసంతో క్రియ జరిగిస్తారు.

యేసు రక్తమందలి విశ్వాసముంచిన వారికి రక్షణ దయచేయబడుతుంది (రోమా 3:23-25). యేసు రక్తం పాపమును క్షమించునను విశ్వాసంపై ఆధారపడని బాప్తిస్మం ఆయన సిలువ మరణానికి పూర్తిగా సంబంధం లేనిదై ఆయన రక్తమందలి విశ్వాసంవలన జరిగే కార్యం కాదు. తన్ను శుద్ధీకరించుటకు యేసు రక్తమందలి విశ్వాసం లేకుండా బాప్తిస్మం ద్వారా ఒకడు రక్షింపబడియున్నట్టయితే అతని బాప్తిస్మం దేవునికి విధేయత చూపడం కొరకైనప్పటికి, యేసు రక్తమందలి విశ్వాసం లేకుండా అతడు రక్షించబడతాడన్న మాట.

తాను బాప్తిస్మం పొందినప్పుడు అతనికి ఇది అర్థం కాకపోయినా పాపక్షమాపణ పొందవచ్చు అని కొందరిచ్చిన ఉదాహరణలకు జవాబుగా సిసిలే మే జూనియర్ యిలా వ్రాశాడు:

> రోగులు సరియైన మందు తీసికొన్నట్టయితే దాని ఉద్దేశం స్పష్టపరచబడడమని వారు ఎరిగినా ఎరుగకపోయినా మందు వారిని బాగుచేస్తుంది. అంతా బాగున్నట్టు వారు ఆలోచించినట్టయితే, వారు తమ వైద్యునికిగాని తండ్రికిగాని విధేయత చూపడానికి తీసుకొన్నప్పుడు ఆ మందు ఇంకా పని చేస్తుంది.[1]

ఇంకొక ఉదాహరణ యిచ్చిన తరువాత అతడిలా వ్రాశాడు,

> ఈ ఉదాహరణలు కార్యం, వాగ్దానం అనేవాటి మధ్యగల సంబంధం దగ్గర ఎలాగైనా పడిపోతాయి. మందుకు స్వస్థతకు స్వభావ సిద్ధంగా సంబంధం కలిగియుంటుంది ... రక్షణ కృపచేత అన్నది సరియైనది గనుకను, బాప్తిస్మం పొందడం ద్వారా సంపాదించింది కాదు, అది విశ్వాసం ద్వారా జరిగేదే. నీటిలోగాని లేక కార్యంలో గాని ఉన్న స్వయ సిద్ధమైన విలువచేత అది జరుగలేదు. బాప్తిస్మాన్ని గూర్చి దానితో రక్షణకుండే సంబంధాన్ని గూర్చి గ్రహించింది ఏమంటే ఒకనికి రక్షింపబడే విశ్వాసముందా అనేది తగినదైయుంది.
>
> రక్షణ కొరకు మన అవసరాన్ని చూస్తాం, నీతిమంతుడుగా తీర్చడానికి క్రీస్తు ప్రసాదించే దానికొరకు ఆయనయందు నమ్మిక ఉంచుదాం, ''నమ్మి బాప్తిస్మం పొందినవాడు రక్షింపబడునని'' ఆయన చెప్పారు గనుక బాప్తిస్మం పొందాం. రక్షింపబడడానికి మనం బాప్తిస్మం పొందినదానిలో, వాగ్దానంచేత వాటిని కలిపిన క్రీస్తునందు మనం విశ్వాస ముంచినట్టయితే బాప్తిస్మానికి రక్షణకు సంబంధం లేనప్పుడు, మనం విశ్వాసం ద్వారా కృపచేత రక్షింపబడియున్నాము.[2]

బాప్తిస్మమే పాపాన్ని తీసివేసినట్టయితే, బాప్తిస్మం పొందినవాని పట్ల విశ్వాసం గాని గ్రహింపుగాని లేకుండానే అతని పాపం తొలిగింపబడుతుందన్న మాట. బాప్తిస్మం అనే కార్యం పాపాలను తీసి వేయలేనందున, మన పాపాల కొరకు రక్తం కార్చిన యేసునందలి విశ్వాసం వాటిని తీసివేయబడడానికి అవసరం. అది సత్యం కానట్టయితే, యేసు రక్తమందలి విశ్వాసంద్వారా పాపక్షమాపణ కాదన్న మాట. శుద్ధీకరించు యేసు రక్తమందలి శక్తియందు విశ్వాసం లేకయే మత సంబంధమైన కార్యంగా దేవునికి విధేయత చూపిన దానిని ఆధారం చేసుకొని అది ఉంటుంది. అలాటి పంథా మానవ పాపస్థితికిని, యేసు రక్తం యొక్క శక్తికిని, బాప్తిస్మానికిని పూర్ణంగా సంబంధం లేనిదైయుంటుంది.

బాప్తిస్మం కాదు, యేసు రక్తమే పాపం తీసివేయ శక్తిగలది గనుకను ఆయన రక్తమందలి విశ్వాసం ఉన్నవాడే బాప్తిస్మం యొక్క మేలుపొందే వీలు ఉంటుంది. పాపక్షమాపణ కేవలం ఒకడు బాప్తిస్మాన్ని కర్మకాండగా పొందడంవలననైనైతే, పాపక్షమాపణకు ఆధారం యేసు రక్తమందలి విశ్వాసం కాక బాప్తిస్మమౌతుంది. రక్షింప శక్తిగల యేసు రక్తమందలి విశ్వాసంవలన కాక కేవలం క్రియల మూలంగానే రక్షణ అనే బోధకంటే క్రొత్త నిబంధనకు విరోధమైంది ఏదీలేదు (ఎఫెసీ. 2:8; రోమా 3:25).

పైన చెప్పబడిన తీర్మానాలకు కొన్ని దృక్పథాలు భిన్నంగా ఉంటాయి:

> ... ఒక ఆజ్ఞకు లోబడమని ప్రభువు ప్రజలకు ఆజ్ఞాపించినప్పుడు, ఎవరి ఉద్దేశాన్ని ఆయన నెరవేర్చితారో, వారు మొదటివేగాని తరువాత వన్నీ చేయకూడదు. అసలు వాస్తవమేమంటే, వారు తరువాత వాటిని చేయలేరు. బాప్తిస్మమునకు సంబంధించిన ''పాపక్షమాపణ'' (అపొ. 2:38), మనుష్యులు బాప్తిస్మం పొందినప్పుడు దేవుడు తన ఉద్దేశాన్ని నెరవేర్చుతాడు. ''పరిశుద్ధాత్మ అను వరం వాగ్దానంగా చెప్పబడినప్పటికిని, మారుమనస్సు పొంది బాప్తిస్మం పొందిన మీదట దేవునిచే ప్రసాదింపబడే దీవెనలైనందున రెండును ఒకే రకములో క్షమాపణతో'' అమర్చబడినవే. బాప్తిస్మం అనే ఆజ్ఞలో ''పాపక్షమాపణ''యే గాని ''పరిశుద్ధాత్మ'' అను వరం గాని భాగమైయుండదు. ఆ రెండును ఫలితాలై ఆజ్ఞకు విధేయత చూపడాన్ని వెంబడిస్తాయి. పాపక్షమాపణయు, పరిశుద్ధాత్మ అను వరమును బాప్తిస్మం నొద్ద దేవుడు యిస్తున్నట్టు ప్రజలు ఎరిగియుండాలని, అలా కానట్టయితే ఏదైనా లేక మేళ్లన్నీ అనుగ్రహింపబడవని ప్రభువునుండి ఒకడు ఎన్నడూ కనుగొనలేడు.[3]

దేవుడొక్కడే పాపాలు క్షమించగలడనేది ఎవడూ కాదనలేడు. అయినా, ఒకని ద్వారా వాగ్దానం చేయబడిందేదో దాన్ని పొందడానికి ఒకడు విధేయత చూపగలడు. యెరికో గోడలను కూల్చుతాడని ఇశ్రాయేలీయులు దేవునియందు విశ్వాసముంచారు గనుక ఆయన వాగ్దానం చేసినదేదో దాన్ని పొందడానికి వారు విధేయత చూపారు.

''ఇరువది రూపాయల కొరకు మీ చేతులు చాపండి!'' అని చెప్పబడే ఉద్దేశం లేక అలాటి ఆజ్ఞకు ఏ దీవెనను జత చేయకుండా ''మీ చేతులు చాపండి!'' అనే ప్రతిపాదనలకు మధ్య చాల వ్యత్యాసముంది. మొదటి ప్రతిపాదనకు వాగ్దానమందలి విశ్వాసం, ఆజ్ఞకు విధేయతగా కార్యం కోరబడుతుంది. తరువాత దానికైతే గుడ్డి విధేయతకు వెలుపల విశ్వాసంగాని, ఉద్దేశంగాని అక్కరలేదు.

మొదటి ప్రతిపాదనను బట్టి ఇరువది రూపాయల కొరకు తన చెయ్యి చాపినట్టయితే, చెయ్యి చాపడమనేది ఇరువది రూపాయలు పొందేదానిగా ఒకనికి యోగ్యత కలిగించింది. అతడు చెయ్యి ఊపడానికైనా లేక మరియొక కారణం కొరకైన అతడు చెయ్యి చాపవచ్చుగాని అతని కార్యం ఇరువది రూపాయలు పొందడానికి యోగ్యత గలదైయుండదు. చెయ్యి చాపినవాని ఉద్దేశాన్ని ఒకడు ఎరిగి యున్నట్టయితే అతడు చెయ్యి చాచింది ఇరువది రూపాయల కొరకో కాదో తెలుసుకోగలడు. రెండవ ప్రతిపాదనను ఆలోచించు అది వాగ్దానం చేయబడినట్టు ఒకడు ఎరిగి గ్రహింపకున్నట్టయితే తనకు ఇరువది రూపాయలు యిచ్చేలా ఒకనికి ఎలా విశ్వాసముంటుంది లేకఇరువది రూపాయల కొరకు అతడు ఎలా చేయి చాపగలడు?

పాత చట్టం క్రింద, జంతువులు కృతజ్ఞతార్పణగా, సమాధాన బలిగా, లేక పాపపరిహారార్థ బలిగా అర్పింపబడవచ్చు (లేవీ. 4:27, 28). ప్రతి అర్పణ ఒక ఉద్దేశం కొరకు తేబడాలి. ఉదాహరణకు, పాపపరిహారార్థ బలి ఒకడు ''తాను చేసిన పాపం కొరకు'' తేవాలి. ఇతర బలుల కొరకు తెచ్చే జంతువులు అవే అయి ఉండవచ్చు గాని, ప్రతి బలియు ప్రత్యేకమైన ఉద్దేశం కొరకు చేయబడాలి.

ఇశ్రాయేలు కుమారులలో ఒకడు చిన్న గొర్రెపిల్లను యాజకుని వద్దకు తెచ్చి బలి అర్పించమని కోరాడనుకుందాం. ''ఈ బలిని నీ వెందుకు తెచ్చావు?'' అని యాజకుడు అడుగుతాడు.

ఎందుకంటే ''దేవుడు బలి అర్పింపనాజ్ఞాపించారు'' అని ఆ మనుష్యుడు జవాబిచ్చాడు.

''బలులకు పలురకాలైన ఉద్దేశాలున్నాయి. నీ ఉద్దేశమేమి?'' అని యాజకుడు తిరిగి అడిగాడు.

''దేవుడు బలి అర్పింప నాజ్ఞాపించారని'' అతడు జవాబిచ్చాడు.

''అది సరిపోదు. నీ బలికి ఒక ఉద్దేశం ఉండాలి'' అని యాజకుడు అతనికి తెలియజేశాడు.

''నేను దీన్ని ఎందుకు అర్పిస్తున్నానో నాకు తెలియదు. బలిని దేవుడు ఆజ్ఞాపించాడని మాత్రమే నాకు తెలుసు'' అని అతడు చెప్పవచ్చు.

''ఈ బలి నీ పాపం కొరకా?'' అని యాజకుడు అడుగవచ్చు.

''పాపం క్షమించడం అనేది దేవుని వంతు'' అని యితడు ఆక్షేపణ చెప్పవచ్చు. ''పాపక్షమాపణకు నేను విధేయుడను కాలేను. నేను కేవలం దేవునికి విధేయుడనౌతాను.''

''నీ బలికి నీకొక ఉద్దేశం లేకున్నట్టయితే నీవు దేవునికి విధేయత చూపలేవు, దేవుడు కేవలం బలులను ఆజ్ఞాపించలేదు ప్రత్యేకమైన ఉద్దేశాల కొరకు ఆయన బలులను ఆజ్ఞాపించారు.''

''నా పాపం యింతకు ముందే క్షమింపబడింది. బలి అర్పించడంలో నా ఉద్దేశం దేవునికి విధేయుడనగుటకే'' అని అతడు చెప్పవచ్చు.

''బలి ఒక ప్రత్యేకమైన ఉద్దేశం కొరకు కాకపోతే నేను దానిని అర్పించలేను. నేను దానిని కృతజ్ఞతార్పణగా లేక సమాధాన బలిగా అర్పిస్తాను లేక పాపపరిహారార్థ బలిగా అర్పిస్తాను కాని కేవలం దేవునికి విధేయత చూపడానికి నేను దాని అర్పించలేనని'' యాజకుడు తన నిర్ణయాన్ని అతనికి చెప్పవచ్చు.

దేవునికి విధేయత చూపడమనే దానిలో బలికంటే ఎక్కువగా చేర్చబడింది, విధేయత చూపించే కార్యానికి కూడ సరియైన ఉద్దేశం ఆధారమైయుండాలి.

అనేక ఉద్దేశాల కొరకు బాప్తిస్మం యివ్వడం జరుగుతుంది (ఉదాహరణకు, ఒక మతశాఖలో

సభ్యుడగుటకు లేక ఒకడు రక్షింపబడినట్టు చూపడానికి). బాప్తిస్మం పొందడంలోని కారణం దేవునికి విధేయత చూపడమైయున్నా, దేవుడు ఏమి చేస్తానని వాగ్దానం చేశాడో దానియందు విశ్వాసంలేని విధేయత దేవునికి విధేయత కాదు.

## ప్రతిపాదన 1: ''యేసు మనకు మాదిరియైయున్నాడు''

మనం బాప్తిస్మం పొందే ఉద్దేశానికి యేసు మాదిరియైయున్నట్టు చెప్పబడింది. ''యేసు బాప్తిస్మం పొందినట్టే మనం బాప్తిస్మం పొంద ఎదురు చూడబడ్డాం'':[4] అనేక విధాలుగా యేసు మనకు మాదిరియే, తాను మారుమనస్సు పొంది క్షమాపణ పొందవలసిన ఏ పాపం లేదు గనుక మారుమనస్సుకు అవసరమైన పాపక్షమాపణలో ఆయన మనకు మాదిరియైయుండనేరరు (అపో. 3:19).

దేవునికి విధేయత చూపడానికి యేసు బాప్తిస్మం పొందారు, గాని పాపక్షమాపణ కొరకు ఆయన బాప్తిస్మం పొందలేదు. యోహాను బాప్తిస్మానికి వచ్చినవారు దేవునికి విధేయత చూపడానికే వచ్చారు. రావడానికి అది మంచి కారణమే గాని అలా రావడంలో వారికున్న ఉద్దేశం అది ఒక్కటే కాదు. వారు తమ పాపాలను ఒప్పుకొంటూ వచ్చారు (మత్తయి 3:6), యోహానుచే ప్రకటింపబడిన క్షమాపణను వారు వెదికారు (లూకా 3:3)

ఆ ఉద్దేశం కొరకు యేసు రానవసరంలేని వాస్తవం ఆ ఉద్దేశం కొరకు తక్కిన వారందరు వచ్చారనే వాస్తవాన్ని రద్దుపరచదు. మనం ఆ ఉద్దేశం కొరకు రావాలనే దాన్ని కూడ అది రద్దుపరచదు. మన చేతులు మలినమైయుండి వాటిని శుద్ధీకరించుకోడానికి వచ్చిన జనులవలె ఉన్నట్టు మనం గ్రహించాలి. మనం యేసు వద్దకు వచ్చి ఆయనకు లోబడడంలో ఉండే ఉద్దేశం ఆయన రక్తం ద్వారా శుద్ధీకరింపబడాలనే. మనకు మనమే శుద్ధీకరింపబడేలా కడుగుకోలేము అనే వాస్తవానికి శుద్ధీకరణ పొందే ఉద్దేశంలో బాప్తిస్మం ద్వారా యేసునొద్దకు రాలేమని అర్థం కాదు. ఉద్దేశానికి మనం లోబడలేము గాని యేసు రక్తంచేత శుద్ధీకరింపబడాలనే ఉద్దేశం కొరకు మనం రాగలము. ఆ ఉద్దేశం కొరకు మనం వచ్చినప్పుడు దేవుడు మన విశ్వాసాన్ని చూస్తారు. మన విశ్వాసాన్ని ఆధారం చేసుకొని ఆయన మన పాపాలను క్షమిస్తారు. మరొక ఉద్దేశం కొరకు బాప్తిస్మం వద్దకు వచ్చిన వ్యక్తి తాను బాప్తిస్మం పొందినప్పుడు యేసు రక్తం ద్వారా తన్ను క్షమించే దేవుని వాగ్దానమందు విశ్వాసంతో విధేయత చూపడంలేదు.

తన తరువాత ప్రతిపాదనలు కొన్ని పరస్పర విరుద్ధంగా కన్పించినా యిక్కడ రూబల్ షెల్లీ సరిగా గుర్తించాడు, ''వ్యక్తిగతమైన విశ్వాసానికి చెందింది ముఖ్యమైన విషయం. ఒకడు గ్రహించేదేమి? ఈ విషయంలో ఒకని ఉద్దేశమేమి''?[5]

ఆయన బాప్తిస్మం పొందవచ్చినప్పుడు నీతి యావత్తు నెరవేర్చడానికి వచ్చినట్టు యేసు చెప్పారు. ఆయన బాప్తిస్మం పొందడంలో ఉద్దేశమేదో ఎరుగరని దాని భావం కాదు. యేసును వెంబడించడంలో దాని ఉద్దేశాన్ని ఎరిగి మనం బాప్తిస్మానికి రావాలి. అంటే మన పాపాలు క్షమింపబడడానికి మనం బాప్తిస్మం పొంద రావాలి.

## ప్రతిపాదన ౭:
## ''పరిశుద్ధాత్మ అను వరము, పాపక్షమాపణ అనేవి ఒకే వర్గంలోనే ఉన్నాయి''

బాప్తిస్మం ఉద్దేశంలో శుద్ధీకరింపబడే గ్రహింపు యొక్క అవసరతకు కొందరు ఆక్షేపణను తెలియజేశారు :

> ''పరిశుద్ధాత్మ అను వరం'' వాగ్దానంగా చెప్పబడినను, క్షమాపణ అనే వర్గంలో ఇది సరిపోతుంది, ఎందుకంటే ఈ వాగ్దానములు మారుమనస్సు పొంది బాప్తిస్మం పొందిన వారికి దేవుడు ప్రసాదించేవైయున్నాయి: ''పాపక్షమాపణగాని లేక పరిశుద్ధాత్మ అను వరం గాని'' బాప్తిస్మపు ఆజ్ఞలో భాగమైయుండలేదు.[6]

''మారుమనస్సు పొంది మరియు ... బాప్తిస్మం పొందుడి మరియు మీరు పాపక్షమాపణను, పరిశుద్ధాత్మను పొందుదురనియు'' లేక ''మారుమనస్సు పొంది పాపక్షమాపణ మరియు పరిశుద్ధాత్మ నిమిత్తము బాప్తిస్మం పొందుడనియు'' అపొ. 2:38 చెప్పడం లేదు. కాని, ''మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు'' అని చెప్పుతుంది. పాపక్షమాపణ మరియు పరిశుద్ధాత్మ అను వరము అనేవి ''*eis* (for) నిమిత్తము'' అనే గ్రీకు పదానికి సమరూపమైన సంబంధంలేనివి. ''నిమిత్తము *eis*'' అనేది పాపక్షమాపణకు సంబంధించిందే (పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మం పొందుడి) గాని, పరిశుద్ధాత్మ అను వరమునకు సంబంధించింది కాదు (''పరిశుద్ధాత్మ నిమిత్తం బాప్తిస్మం పొందుడి'' అని లేదు). బాప్తిస్మం పాపక్షమాపణ నిమిత్తమే కాని, పరిశుద్ధాత్మ వరము నిమిత్తము మరియు పాపక్షమాపణ నిమిత్తము కాదు. పరిశుద్ధాత్మ అను వరము పొందుటకు పాపక్షమాపణ నిమిత్తం యేసు క్రీస్తు నామమందు పొందు బాప్తిస్మం షరతైయుంది.

ఈ విశిష్టతను అనేకమైన తర్జుమాలు వెలికి తెచ్చాయి:

> మారుమనస్సు పొంది మరియు పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మం పొందుడి. మరియు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు (NIV, also Green, *A Literal Translation*).
>
> మారుమనస్సు, ... మరియు బాప్తిస్మం పొందుడి ... పాపక్షమాపణ నిమిత్తము; మరియు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు (NASB, RSV, NRSV).

ఈ తర్జమాలన్నిటిలో పాపక్షమాపణ తరువాత బిందువు లేక సెమికొలన్ ఉంచడం ద్వారా మారుమనస్సు పొంది పాపక్షమాపణ కొరకు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మం పొందినవారికి అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ అను వరం దీవెనయై ఉన్నట్టు చూపించబడింది. అందువలన, పరిశుద్ధాత్మ అను వరాన్ని పొందడానికి ఒకడు బాప్తిస్మం పొందలేదు, కాని పాపక్షమాపణ పొందడానికే బాప్తిస్మం పొందుతాడు, దానిని పరిశుద్ధాత్మ అను వరం వెంబడించింది.

క్రొత్త జన్మను తెచ్చుటలో బాప్తిస్మం పని కలిగియుంది. క్రొత్తగా జన్మించిన వారికి అనుగ్రహింపబడిన వరమే పరిశుద్ధాత్మ అను వరము (గలతీ. 4:6), జన్మ తరువాతనే యిది జరిగింది. జన్మించడానికి ఒకడు బాప్తిస్మం పొందుతాడు. అతడు జన్మించినందున పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడింది. బాప్తిస్మం, పరిశుద్ధాత్మ అను వరము అనేవి పాపక్షమాపణకును, నూతన జన్మకును సమానమైన బాంధవ్యం కలిగియుండలేదు. వ్యర్థమైన మత కర్మను బట్టి క్రొత్త జన్మ జరుగదు. బాప్తిస్మమందు శుద్ధీకరణయు నూతన జీవమును కోరే ఒక మనుష్యుని యొక్క స్మృతిగల ప్రయత్నంచేత అది తేబడింది.

## ప్రతిపాదన 3:

## ''బాప్తిస్మం 'దేనిలోనికో' అనే ప్రతిదాన్ని ఒకడు గ్రహించనవసరం లేదు''

ఈ క్రింది వాటి ''లోనికి'' బాప్తిస్మమని (*eis*ను) కొందరు సూచించారు,

(1) తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మయొక్క నామంలోనికి (మత్తయి 28:19).

(2) పాపక్షమాపణకు (అపొ. 2:38; మార్కు 1:4; లూకా 3:3; మత్తయి 26:28).

(3) ప్రభువైన యేసు నామమున (అపొ. 19:5).

(4) క్రీస్తులోనికి (రోమా 6:3).

(5) క్రీస్తు మరణంలోనికి (రోమా 6:3).

(6) సంఘమను, క్రీస్తు శరీరంలోనికి (1 కొరింథీ. 12:13).

ఇలాగు వారేమని వాదించారంటే, అపొ. 2:38లో పేతురు బోధించినవారికి పాపక్షమాపణ అర్థం కావలసి వచ్చినప్పుడు బాప్తిస్మం దేనికని చెప్పబడిందో *eis* (''లోనికి'') దానంతటిని వారు గ్రహించాలి.[7]

దీనిలో ఉన్న సమస్య ఏమంటే మత్తయి 28:19; అపొ. 19:5; రోమా 6:3; 1కొరింథీ. 12:13లో చెప్పబడిన గ్రీకు ప్రయోగాలు అపొ. 2:38లో దానికి భిన్నంగా ఉన్నాయి. అపొ. 2:38; మార్కు 1:4, లూకా 3:3, మత్తయి 26:28లో ఉన్న *eis* యొక్క ఒత్తిడిని ఇలా ఆలోచన చేయాలని Oepke అన్నాడు.

మనం బాప్తిస్మం పొందడంలో ఉన్న ఉద్దేశమేమో దేవునికి తెలుసు దీనిని ఆధారం చేసుకొని పరిశుద్ధాత్మను అనుగ్రహిస్తాడు. ధర్మశాస్త్రం క్రింద ఉన్నవారు పాపక్ష మాపణ కొరకు బలులను ఎలా తెచ్చారో అలాగే మన పాపాలు శుద్ధీకరింపబడాలనే ఉద్దేశంతో మనం బాప్తిస్మం దగ్గరకు రావాలి. వేరే ఉద్దేశం కొరకు వచ్చినవారు బాప్తిస్మంతో దేవుడు జతచేసిన భావాన్ని పోగొట్టుకుంటారు.

## ప్రతిపాదన 4:

## ''అబ్రాహాం ప్రయాణం ఒక ఉదాహరణ''

బాప్తిస్మం యొక్క ఉద్దేశాన్ని ఒకడు ఎరుగనవసరం లేదు అనడానికి అబ్రాహాం యొక్క ప్రయాణాన్ని ఉదాహరణగా కొందరు చెప్పారు.

దేవునికి విధేయత చూపడంలో అబ్రాహాం తన స్వదేశాన్ని వదలి తన ప్రయాణాన్ని ఎక్కడో ప్రారంభించాడు, ఎక్కడికి వెళ్లాలో ఎరుగనప్పుడే అతడు తన ప్రయాణాన్ని ప్రారంభించాడు (హెబ్రీ. 11:8). దేవుడు అతనిని ఎక్కడికి నడిపిస్తున్నారో అతడు ఎరిగియున్నట్టయితే అంతకంటే ఎక్కువ విధేయుడుగా అతడు ఉండేవాడా?[9]

తాను ఎందుకు బాప్తిస్మం పొందాలో ఎరుగనవసరం లేదు అని రుజువు చేయడానికి అబ్రాహాం ప్రయాణాన్ని ఉపయోగించేదానిలో రెండు సమస్యలు బయలుదేరుతాయి. మొదటిది, తన స్వదేశాన్ని విడిచి తాను చూపే దేశానికి వెళ్లుమని దేవుడు అబ్రాహాంతో చేసిన ప్రతిపాదనలో కేవలం ఆజ్ఞయే యిమిడియుండలేదు. అతడిలా చేసినట్టయితే, తనను గొప్ప జనముగా చేసి భూలోకంలోని కుటుంబాలన్నిటిని తన ద్వారా ఆశీర్వాదిస్తాడని కూడ దేవుడు తెలిపాడు (ఆది. 12:1–3). రెండవది, తాను ఎక్కడికి వెళ్లవలెనో ఎరుగకయే అబ్రాహాం తన స్వదేశాన్ని విడిచాడు గాని ఎక్కడికి వెళ్లవలెనో దేవుడు అతనికి చూపిస్తాడు అనే వాగ్దానం లేకుండా పోలేదు (ఆది. 12:1).

బాప్తిస్మంలో దీనికి సమాంతరం అనేక సార్లు జరిగింది. పాపక్షమాపణకుగాను నీటిలో ఒకడు బాప్తిస్మం పొందడానికి తీర్మానించుకొన్నాడు. ఎక్కడ బాప్తిస్మం పొందాలో అతడు ఎరుగకుండా పోతాడు. రక్షణకు అవసరమైన విశ్వాసం వాగ్దానం చేయబడిన దేవునియందలి విశ్వాసం (నీళ్లు ఎక్కడ ఉంటాయో కనుగొనడానికి వెళ్లడం కాదు). అబ్రాహాం విశ్వాసంలో యిది సత్యం; అతని విశ్వాసం దీవెనలను వాగ్దానం చేసిన దేవునియందు, దేవుడు వాటిని ఎక్కడ నెరవేర్చుతాడో అనే దానియందు కాదు.

అబ్రాహాము ఎక్కడికి వెళ్లవలెనో గ్రహించలేదు ఎందుకంటే తాను ఎక్కడికి వెల్తున్నాడో దాన్ని దేవుడు అతనికి బయలుపర్చలేదు. దేవునియందు అతడు విశ్వాసముంచాడు. మనం బాప్తిస్మం పొందితే ఆయన ఏమి చేస్తాడో దేవుడు బయలుపర్చాడు, దీనికి అర్థమేమంటే ఆయన ఏమి చేస్తాడో మనం గ్రహించగలం. దానియందే మనం విశ్వాసముంచాలి.

## ప్రతిపాదన ౩:
## “యెరికో వద్ద ఇశ్రాయేలీయుల కార్యానికి కారణం వారు గ్రహింపనవసరం లేదు”

యెరికో గోడల చుట్టూ ప్రదక్షిణము చేస్తున్న దాని గూర్చి ప్రశ్న అడుగబడింది, “వారు (ఇశ్రాయేలీయులు) ఎందుకు ప్రదక్షిణం చేస్తున్నారో గ్రహించకుండా ప్రదక్షిణం చేస్తునేయుంటే, గోడలను దేవుడు అలాగే నిలిపియుండేవారా?”[10] దేవుడు సరిపోయిన, స్పష్టమైన, సంపూర్ణమైన ఆజ్ఞ నిచ్చారు. తాను ఆజ్ఞాపించినదాన్ని వారు చేసినట్టయితే ఆయన ఏమి చేస్తారో కూడ స్పష్టంగా తెలియచేశారు (యెహోషువ 6). వారు గ్రహించారు గనుక దేవుడు వారికి వాగ్దానం చేసిన దానిని నెరవేర్చుతాడనే నిరీక్షణతోనే వారు ప్రదక్షిణం చేశారు. విశ్వాసాన్ని ఆధారం చేసుకొని దేవుడు ఆ గోడలను కూల్చాడు (హెబ్రీ. 11:30).

వారి విశ్వాసం వేటిలో ఉంది? వారి ప్రదక్షిణంలోనా? వారు కేకలు వేయడం లోనా? వారు

పొట్టేళ్ల కొమ్ములను ఊదడంలోనా? గోడలను కూలద్రోసే దేవుని యందలి విశ్వాసం ప్రదక్షిణం చేసేలా వారిని నడిపించింది. వారి విశ్వాసాన్ని బట్టి దేవుడు కూల్చారనేది వాస్తవం. అంటే గోడలు కూల్చుతాడని వారికి ఆయనయందు విశ్వాసం లేకున్నట్టయితే వారు ప్రదక్షిణం చేసినా, కేకలు వేసినా, పొట్టేలు కొమ్ము బూరలను ఊదినా, ఆయన గోడలను కూల్చేవారుకారు.

దేవుని పక్షంగా వాగ్దానం గోడలను కూల్చడం; వారి పక్షంగా ప్రదక్షిణం చేయడం, కేకలు వేయడం, పొట్టేలు కొమ్ము బూరలను ఊదడంతో, తన వంతు దేవుడు చేస్తారనే విశ్వాసం కలిగియున్నారు.

మన సందర్భంలో దేవుని వంతు, మన పాపాలు క్షమించడం. దేవుడు తన వంతు చేస్తారనే విశ్వాసంతో బాప్తిస్మం పొందడం మన వంతు. దేవుని వంతు మనం గ్రహించనట్టయితే, తన వంతు ఆయన చేస్తారనే దేవునియందలి విశ్వాసంతో మనం కార్యాలను జరిగించలేము.

తగినంత గ్రహింపు లేకపోడం విశ్వాసాన్ని నిరోధిస్తుందని, గనుక రక్షణ నిరోధించ బడుతుందని ఎరగడానికి అపవాది తెలివిగలవాడైయున్నాడు. ''వారు వినువారుగాని నమ్మి రక్షణ పొందకుండునట్లు అపవాది వచ్చి వారి హృదయంలో నుండి వాక్యమెత్తుకొని పోవును'' (లూకా 8:12). ''ఎవడైనను రాజ్యమునుగూర్చిన వాక్యము వినియు గ్రహింపక యుండగా, దుష్టుడు వచ్చి వాని హృదయములో విత్తబడిన దానిని యెత్తికొనిపోవును'' (మత్తయి 13:19). గ్రహింపే విశ్వాసానికి ఆధారమై యుంది (రోమా 10:17); విశ్వాసమే దేవునికి అంగీకారమైన క్రియకు ఆధారమైంది (హెబ్రీ. 11:6); గనుక, రక్షణకు గ్రహింపు అవసరమైయుంది (మత్తయి 13:15). పాపక్షమాపణ కొరకు అవసరమైందేదో ఒకడు అర్థం చేసుకున్నప్పుడు పాపక్షమాపణకు అర్థమైంది అతడు చేసినా విశ్వాసంతో కార్యం చేయలేడు గనుక; తాను చేస్తున్న దానికిని, వాగ్దానం చేయబడిన దీవెనకును మధ్యగల సంబంధాన్ని అతడు గ్రహించలేడు. అలాటి క్రియ గుడ్డి విధేయతయేగాని విశ్వాసపు క్రియ కాదు. రక్షించేది కేవలం విధేయత కార్యం కాదుగాని, శుద్ధీకరించు యేసు రక్తమందలి విశ్వాసం మీద ఆధారపడిన విధేయత కార్యమైయుండాలి.

## ప్రతిపాదన ౬:
## ''ఆశీర్వాదములన్నిటి కొరకు ఒకడు బాప్తిస్మం పొందాడు''

బాప్తిస్మం పొందినవానికి లభ్యమయ్యే అనేక దీవెనలను పేర్కొన్న తరువాత (జిమ్మి ఆలెన్) Jimmy Allen యిలా అన్నాడు:

> తార్కికంగా, ముంచబడే సమయంలో ప్రభువు అనుగ్రహించే దీవెనగా పాప క్షమాపణను ఒకడు గ్రహించనందున వ్యక్తి తిరిగి ముంచడం పొందాలని ఒకడు వాదించినట్టయితే, దేవునిచే నెరవేర్చబడే ఇంకొక కారణాన్ని అతడు గ్రహించడానికి తప్పిపోయినప్పుడు అతడు దాన్ని ఎరిగిన తరువాత అతడు మరొక బాప్తిస్మం పొందాలని దాని భావమౌతుంది.[11]

ఒక ఉద్దేశం కొరకు మనం కార్యం జరిగించినప్పుడు, అనేక దీవెనల కొరకు మనం తలుపు తెరువవచ్చు. ఆ దీవెనలు ఆ కార్యం యొక్క ఉద్దేశం కాకపోయినా, ఆ కార్యానికి ప్రతిఫలం కావచ్చు.

ఒక మనుష్యుడు వివాహపు లైసెన్స్ పొందవచ్చు, రోడ్డు మీద నడిచిపోయి వివాహం చేసుకోవాలంటే ''నేను చేస్తాను'' అని చెప్పాడు. వివాహం చేయడంలో అతడు ఈ పని చేయడానికి ప్రతిఫలంగా వివాహానికి చెందిన అనేక దీవెనలు సాధ్యం చేయవచ్చు. అదే విధంగా, పాపి దేవునితో తన బాంధవ్యాన్ని సరిచేసుకోడానికి బాప్తిస్మం పొందాలి, దేవునితో అతడు యిక ఎన్నడూ వేరు చేయబడకుండా అతని పాపాలు క్షమించబడాలి. ఈ విధంగా లోబడడం ద్వారా క్రీస్తునందున్న అనేక దీవెనలకు ద్వారం తెరువబడుతుంది (ఎఫెసీ. 1:3).

బాప్తిస్మం పొందినవాడు క్రొత్త బాంధవ్యంతో జతకూడిన దీవెనలన్నిటిని అర్థం చేసుకోవలసిన అవసరం లేదు. వివాహం చేసుకుంటున్న వానివలె, బాప్తిస్మం పొందేవాడు బాంధవ్యంలో ప్రవేశించడానికి అవసరమైందేదో దానిని ఎరిగి ఆ ఉద్దేశంతో కార్యం జరిగించడమే. ఇలా చేయడం ద్వారా, బాప్తిస్మం యొక్క దీవెనలన్నీ గ్రహించినా గ్రహించకపోయినా అతనికి లభ్యమౌతాయి. ప్రతి దినం అతడు క్రొత్త దీవెనను నేర్చుకోవడం తటస్థించితే, వివాహంలోని క్రొత్త దీవెనలన్నిటిని గ్రహించినప్పుడెల్ల తిరిగి వివాహం చేసుకోవడం ఎలా అవసరం ఉండదో అలాగే బాప్తిస్మమందు క్రొత్త దీవెనలు ఎరిగినప్పుడెల్ల తిరిగి బాప్తిస్మం పొందనవసరం లేదు. బాప్తిస్మమందు అవసరమైందేదో అది చేయడంలో లేక వివాహం చేసుకున్న తరువాత క్రొత్త బాంధవ్యానికి దీవెనలన్నీ ఎలా లభ్యమౌతాయో అవన్నీ ముందుగానే సమకూర్చబడ్డాయి.

సిసిల్ మే జూనియర్ (ఈ సంగతిని) సరిగా చెప్పాడు,

> ''పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు'' అనే దానికంటే, ''పాపక్షమాపణ కొరకు'' అనేదాన్ని గ్రహించారా లేదా అనేది ప్రశ్న కాదు. ''పాపములు ముందుగానే చెల్లింపబడినవి'' అనేదానికంటె ''పాపక్షమాపణ కొరకు'' అనేదాన్ని ఒకడు గ్రహించాడా లేదా అనేది; ''నేను క్రీస్తులో ఉన్నాను గనుక'' అనే దానికంటె, ''క్రీస్తులోనికి'' అనే దాన్ని గ్రహించాడా లేదా ... ముందుగానే రక్షణ వచ్చింది అని నమ్మి బాప్తిస్మం పొందినవాడు బాప్తిస్మం కొరకైన ఉద్దేశమంతటిని వ్యర్థపరచాడు.[12]

## ప్రతిపాదన 7:
## "బాప్తిస్మం కొరకైన ఒక ఉద్దేశం యితర ఉద్దేశాలన్నిటిని చేర్చుతుంది"

దేవునికి విధేయత చూపడమనేది బాప్తిస్మం పొందడానికి ఉండే ఒక ఉద్దేశమని చెప్పబడింది. అది యితర ఉద్దేశాలన్నిటిని చేర్చుతుంది:

> బాప్తిస్మం పొందడానికి గల ఉద్దేశాలన్నిటిని ఒకడు అర్థం చేసుకోవాలి లేక ఆ ఒకటి యితర కారణాలన్నిటిని చేర్చేదిగా ఉండాలి ... దేవునికి విధేయత చూపడమే యితర ఉద్దేశాలన్నిటిని కలిపే ఉద్దేశమని నేను నమ్ముతున్నాను. దేవునికి విధేయత చూపడానికి యేసు బాప్తిస్మం పొందారు (మత్తయి 3:15–17), మరియు ఏ ఒక్క మనుష్యుడు కూడ బాప్తిస్మం పొందడంలో ప్రభువు ఉద్దేశానికి మించిన ఉద్దేశాన్ని కలిగియుండలేదు.[13]

యేసు బాప్తిస్మంతో కలిసియున్న ఉద్దేశాలలో, తక్కిన ఉద్దేశాలను విస్మరించి, మనం బాప్తిస్మం పొందవలసిన ఉద్దేశాలను అలక్ష్యం చేసి, ఈ ఉద్దేశంతో మనం బాప్తిస్మం పొందాలని ఈ ఉద్దేశాన్నే ఏరుకొనడానికి ఒకనికి హక్కేముంది?

యేసు, దేవునికి విధేయత చూపడానికి పొందిన బాప్తిస్మంలో పాపక్షమాపణ, రక్షణ, క్రొత్త జన్మ అనేవి చేర్చబడ్డాయా? లేనట్లయితే, దేవునికి విధేయత చూపడం అనే బాప్తిస్మంలో బాప్తిస్మానికి సంబంధించిన ఉద్దేశాలన్నీ కలిసియుండలేదన్న మాట. దేవునికి విధేయత చూపాలని యేసు పొందిన బాప్తిస్మంలో మన బాప్తిస్మం ఒక కారణమైయుంది, గాని దాన్ని మించి సిలువలో చిందించిన యేసు రక్తంచే సాధ్యపరచ బడిన పాపక్షమాపణ, దేవునితో నూతన బాంధవ్యంలో ప్రవేశించడం లాంటి ఉద్దేశాలు అందులో చేర్చబడ్డాయి. గుడ్డి విధేయత మీద ఆధారపడి, యేసు రక్తమందలి విశ్వాసంనుండి తొలిగించి, దాన్ని తక్కువగా ఎంచేవారు బాప్తిస్మాన్ని వ్యర్థమైన మత కర్మగా చేసినవారౌతారు. గ్రహింపులేని, అర్థరహితమైన కార్యకలాపం మనిషిని దేవునితో సహవాస బాంధవ్యానికి తెచ్చినట్లు బైబిల్లో ఎక్కడాలేదు.

## ముగింపు

బాప్తిస్మం ద్వారా ఒకడు దేవునితో ఒక క్రొత్త బాంధవ్యంలో ప్రవేశిస్తాడు. అది అనేక దీవెనలకు ద్వారం తెరుస్తుంది. బాప్తిస్మం దేవుని ఆజ్ఞకు గుడ్డి ప్రత్యుత్తరాన్ని మించినదైయుంది. ఎందుకంటే, అది గత పాప జీవితపు గుర్తింపును, యేసు ప్రభువు అనే స్థితిని, పాపాలు క్షమించే శక్తిని, యేసు కొరకు జీవించాలనే తీర్మానాన్ని, దేవునితో క్రొత్త బాంధవ్యంలో ప్రవేశించడం అనేవాటిని యిందులో చేర్చుతోంది. అలా ఉద్దేశంతోను, గ్రహింపుతోను బాప్తిస్మం పొందనివాడు క్రొత్త నిబంధన బాప్తిస్మాన్ని పొందలేదని, మరియు ఈ కారణాన్ని బట్టి యేసునందలి విశ్వాసంవలన, దేవునితో తన బాంధవ్యాన్ని సరిదిద్దుకొన తీర్మానించుకొని, యేసునందు తన విశ్వాసాన్ని ఒప్పుకొని, యేసు రక్తంచేత కడుగబడేలా ఆయనతో కూడ బాప్తిస్మమందు పాతిపెట్టబడి, పాపక్షమాపణద్వారా దేవునితో క్రొత్త బాంధవ్యంలో ప్రవేశించాలి.

సూచనలు

[1]Cecil May, Jr., "The Nature of Faith, and the 'Rebaptism' Question,'' Magnolia Bible College, *Preacher Talk 8* (March 1992): 3. [2]Ibid. [3]Jimmy Allen, *Rebaptism?* (West Monroe, La.: Howard Publishing Co., 1991), 41. This work is chosen becase of its extensive presentation and copious quotations from those who agree with him and not because of any animosity toward the author. [4]Ibid., 46; see also pages 47-48. [5]Rubel Shelly, *I Just Want to Be a Christian* (Nashville: 20th Century Christian, 1986), 124. [6]Allen, 41. [7]Ibid., 117. [8]A. Oepke, "*eis,*" in *Theological Dictionary of the New Testament*, ed. Gerhard Kittel, trans. and ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 2:429. [9]Allen, 42. [10]Ibid., 43. [11]Ibid., 173. [12]Cecil May, Jr., "The Purpose of Baptism, and the 'Rebaptism' Question,'' Magnolia Bible College, *Preacher Talk 8* (February 1991): 3. [13]Allen, 173.